పత్రికాప్రకటన కాకినాడ, జూలై, 2 2018.

ప్రజలు అనారోగ్యాలు పాలు కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని,ఆరోగ్య సుత్రాలు పాటించేలా ప్రజలను చైతన్యపర్చాలని వైద్య ఆరోగ్య శాఖ, ప్రజారోగ్య శాఖ అధికారులను జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు.

సోమవారం కలక్టరు కార్యాలయ ఆవరణలో దోమల పై దండ యాత్ర - పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలలో భాగంగా సంచార మలేరియా మరియు డెంగ్యూ క్లీనిక్ వాహనాలను జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం వలన మురుగు నిల్వలు కారణంగా జ్వరాలు, వైరస్ వలన, బ్యాక్టిరియా వలన, పరాన్నజీవుల వలన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియాసిస్ వంటి వ్యాదులు దోమల వలన ప్రజలకు సంక్రమిస్తాయన్నారు. అనారోగ్యాల పాలుకాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన మాత్రమే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. వర్షాకాలంలో దోమల వలన మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణ కొరకు జిల్లాలోని 12 పట్టణ ప్రాంతాలైన నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలోని 11,18,338 మంది జనాభాకు 348 వార్డులలో 7 సంచార మలేరియా, డెంగ్యూ క్లినిక్‌లు వాహనాలను ఏర్పాటు చేసి, మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమం ద్వారా వైద్య బృందం పర్యటించి ఆయా ప్రాంతాలలో ఇంటింటి సర్వే చేపట్టి జ్వరాలు కలిగి ఉన్న కేసులు, గుర్తించి, అవసరమైన చోట్ల బ్లడ్ శ్యాంపిల్స్ తీసుకుని వారికి తదుపరి వైద్య సహాయం కొరకు చర్యలు తీసుకోవడం తో పాటు ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తారన్నారు. మంచినీటి గుంటల్లోను, కుండీలు, రోళ్ళు, కొబ్బరి చిప్పలు, టైర్లు, పనికి రాని ఖాళీ డబ్బాలు, కుళాయిల వద్ద నీరు నిల్వలు లేకుండా చూడాలని, డ్రైయిన్లలో యాంటీ లార్వా, ఫాగింగ్ చేపట్టి పాజిటివ్ కేసులుగా గుర్తించిన వారికి వైద్యం అందించి, వారు వ్యాధుల నుండి పూర్తి ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ప్రతీ శుక్రవారం డ్రైడేగా ఆచరించి,ప్రతీ ఒక్కరూ వారి ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మురుగు, గుంతలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి.రమేష్ కిషోర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డెంగ్యూ వ్యాధి నివారణకు పట్టణ ప్రాంతాలలో ప్రజలను చైతన్యవంతులు చేయడానికి జిల్లాలో ఏడు వాహనాలలో ఎంపిహెచ్ఓ, హెల్త్ ఎడ్యూకేటర్, ఎంపిహెచ్ఎస్, ఎంపిహెచ్ఏ సిబ్బంది పట్టణ ప్రాంతాలలో పర్యటించి ప్రతీ వార్డులోని, ఇళ్ల లోని ప్రజలను చైతన్యవంతం చేసి, ఆరోగ్య సూత్రాల గురించి తెలియజేయడంతో పాటు పరిసరాల శుభ్రత పాటించేలా వివరించడం జరుగుతుందన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి, వారి పరిసరాలు,ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరచూ జ్వరం వస్తుంటే వైద్యులను సంప్రదించి అవసరమైన రక్తపరీక్షలు వెంటనే చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన దోమల పై దండ యాత్ర- పరిసరాల పరిశుభ్రత అనే బుక్‌లెట్‌ను జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారిణి ఎం.తులసీ, మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్ అనంత కిషోర్, విబిటి జిల్లా కన్సల్టెంట్ సిహెచ్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వి.కామేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వై.నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )